క్లుప్తంగా

రేపు సర్వసభ్య సమావేశం

ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని ది విశాల సహకార సంఘంలో రేపు (సోమవారం) సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలం లో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన ఐల బోయిన కొమురమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి బీజేపీ నాయకుడు, వృక్ష ప్రదాత జన్నారపు సురేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు శనివారం 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి పరామర్శ



కమలాపూర్ : మండలంలోని మాదన్నపేటకు చెందిన గీత కార్మికుడు జనగాని ఓదెలును సర్వాయి పాపన్న మోకుదెబ్బ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుర్రపు సురేష్, గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మండ రఘు పతి శనివారం పరామర్శించారు. ఓదెలు 24న సాయంత్రం తాటి చెట్టుపై నుంచి జారి కింద పడి గాయాలపాలవగా ఆయన్ను తోటి కార్మికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిం చారు. ఈ క్రమంలో ఓదెలు డిశ్చార్జ్ అయ్యి ఇం టికి చేరుకోగా ఆయన్ను సురేష్, రఘుపతి పరామర్శించారు. ఓదెలుకు ప్రభుత్వం నుంచి సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కత్తి రమేష్ గీత కార్మికులున్నారు.

నర్సక్కపల్లెలో..

నడికూడ : మండలంలోని నర్సక్కపల్లె గ్రామా నికి చెందిన సురావు మధుకర్, పసుల ఎల్లమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుం బాలను తెలంగాణ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శనివారం పరామ ర్శించారు. అనంతరం ఆర్థికసాయం అందజే శారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌రావు, రాజు, ధర్మారావు, సతీష్, సారయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తిపాకలో..

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామా నికి చెందిన న్యూస్–10 ఛానల్ ఎడిటర్ చెన్న రామకృష్ణను అతడి తల్లి శకుంతల ఇటీవల మృతి చెందిన సందర్భంగా వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, మాజీ అధ్య క్షుడు గడ్డం కేశవమూర్తి, డీంబాయ్ టీవీ సీఈఓ వేముల సదానందం శనివారం పరామ ర్శించారు. తొలుత శకుంతల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో టీఏజెఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆర్‌వీ ప్రసాద్, సీనియర్ రిపో ర్టర్ తక్కళ్లపల్లి శ్రీనివాస్, విలేకరులు బాల్నె తిలక్‌బాబు, మంత్రి వెంకటేశ్వర్లు, రంగు శ్రీధ ర్, కాళేశ్వరం నర్సయ్య, బలిజె వేణు ఉన్నారు.

ఆహ్వానం



శాయంపేట : మండలంలోని మైలారం గ్రామంలో ఈనెల 29న నిర్వహించనున్న ఎస్సీ కార్పొరేషన్ అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర చైర్మన్ బండ శ్రీనివాస్‌ను సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, మసికె కళ్యాణ్ ఆహ్వానించారు. ఈ మేరకు శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో సర్పం చ్ ప్రసాద్, కళ్యాణ్ శనివారం కలిసి మాట్లా డారు. తొలుత పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ

ఖిలా వరంగల్: ఇటీవల ఐఎన్‌టీఎస్ఓ నిర్వ హించిన పోటీ పరీక్షల్లో వరంగల్ శంభునిపే టలోని రెనాల్డ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈమేరకు వారిని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ శనివారం అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, మహేష్, రామ్, ప్రైమరీ ఇన్‌చార్జ్ కావ్య, ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

మామునూరు : ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి ఆటోరిక్షా బోల్తాపడగా విద్యా ర్థితో పాటు ఆటోడ్రైవర్‌కు తీవ్రగాయాల య్యాయి. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం ఖిలా వరంగల్ మండలం వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై నాయుడు పెట్రోల్ బంక్ వద్ద జరిగింది. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలానికి మామునూరు పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



శాయంపేట : మాట్లాడుతున్న వైద్యాధికారి క్రాంతికుమారి

శాయంపేట : ఆహారంలో చిరుధాన్యాలు తీసు కోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించొచ్చని పరకాల సీడీపీఓ భాగ్యలక్ష్మి, ఆర్‌బీఎస్‌కే వైద్యు రాలు క్రాంతికుమారి తెలిపారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దకోడె పాక శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల గురు కుల పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్ర మంలో వారు మాట్లాడారు. చిరుధాన్యాల ఆవశ్యక తను వివరించారు. ఎదుగుతున్న పిల్లలకు చిరుధా న్యాలు అందించాలని చెప్పారు. ఐసీడీఎస్ ఆధ్వ ర్యంలో హిమోగ్లోబిన్ టెస్ట్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్య రమేష్, ఏఎన్‌ఎం నిర్మల, ఆశ కార్యకర్తలు స్వప్న, సువర్ణ పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలోని తిరుమలగిరిలోని కేజీబీవీలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ భాగ్యలక్ష్మి మాట్లాడారు. ఆడపిల్లలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. తొలుత విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహిం చారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వాసవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ నర్మద తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : మండలంలోని నారాయణగిరిలో చిరు ధాన్యాల వంటకాల ప్రదర్శన చేపట్టారు. ఈ సంద ర్భంగా సీడీపీఓ కె.మధురిమ మాట్లాడారు. ప్రతిరోజు ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్ర సోమిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.రజిత, ఆర్.ర మాదేవి, ఎల్.రమాదేవి, డి.రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎం రమాదేవి, స్వప్న పాల్గొన్నారు.

కమలాపూర్ : మండలంలోని కన్నూరులోని అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరి రాంచందర్‌రావు మాట్లాడారు. కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు, అండు కొర్ర లు, రాగులు, జొన్నల్లో పోషకాలు ఎక్కువగా ఉం టాయని చెప్పారు. చిరుధాన్యాలు తీసుకుంటే కలిగే లాభాల గురించి వివరించారు.



కమలాపూర్ : ప్రతిజ్ఞ చేస్తున్న టీచర్లు, విద్యార్థులు

బాలికల హైస్కూల్‌లో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ లోని విద్యార్థినులకు అంగన్‌వాడీ టీచర్ పద్మకు మారి అవగాహన కల్పించారు. అనంతరం విద్యా ర్థినులతో కలిసి అంగన్‌వాడీ టీచర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ భాస్కర్‌రావు, ఉపసర్పం చ్ కుమారస్వామి, హెచ్‌ఎం లక్ష్మారెడ్డి, ఉపాధ్యా యులు రాంబాబు, సమ్మయ్య, తిరుపతిరెడ్డి, శోభారాణి, విమల, వేణు, వెంకటస్వామి, అంగన్ వాడీ టీచర్లు కవిత, స్వప్న, రజిత, పూర్ణిమ, రజిత, ఉమాదేవి, శ్రీలత, తిరుమల, ఏఎన్‌ఎం రజిత, ఆశ కార్యకర్తలు కృష్ణవేణి, మంజుల పాల్గొన్నారు.



ధర్మసాగర్ : మహిళలతోపాటు సర్పంచ్ సోమిరెడ్డి



దామెర : రక్త పరీక్ష చేస్తున్న ఆర్‌బీఎస్‌కే సిబ్బంది

దామెర : మండలంలోని పులుకుర్తిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జం గం రాణి మాట్లాడారు. కిషోర బాలికలు, గర్భిణు లు, బాలింతలకు రక్తహీనతను గుర్తించే పరీక్షలు నిర్వహించారు. అనంతనం మానవహారం నిర్మించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే ఫార్మసిస్ట్ అవినాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పద్మ, అంగన్‌వాడి సిబ్బంది జయ, ఉదయ, రేణుక, సంధ్య, ఆశాకార్యకర్తలు దేవి, స్వర్ణ, రమ ణ, వీఈఏ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత దుర్మార్గం



ఐనవోలు : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



శాయంపేట : మాట్లాడుతున్న దూదిపాల బుచ్చిరెడ్డి

ఐనవోలు : రాహుల్‌గాంధీపై అనర్హత దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పున్నే లు క్రాస్‌లోని వరంగల్–ఖమ్మం రహదారిపై ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించి ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భం గా శ్రీనివాస్ మాట్లాడారు. రాహుల్‌గాంధీపై అన ర్హత వేటు వేయడం దుర్మార్గమన్నారు. రాహుల్‌గాం ధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు బీజేపీ భయప డుతోందని తెలిపారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దిం చేందుకు శ్రేణులు కంకణబద్ధులు కావాలని కాంక్షిం చారు. కార్యక్రమంలో నాయకులు సమ్మెట మహేం దర్, కూస చిరంజీవి, మేట చిరంజీవి, కొత్తూరు సునీల్, ఇల్లందుల ఎలిషా, ఎండీ రహీం పాషా, బొమ్మినేని రాకేష్‌రెడ్డి, బరిగల స్వామి, ఇల్లందుల సారయ్య, పైండ్ల సంపత్, అరూరి అశోక్, రాజు, మల్లేశం, వెంకన్న, ప్రతాప్, హరీష్, సమద్ తదిత రులు పాల్గొన్నారు.

అప్రజాస్వామికం

శాయంపేట : ఏఐసీసీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేం ద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. దేశ సంపదను ఒకరిద్దరి చేతుల్లో పెట్టడాన్ని ప్రశ్నిస్తూ రాజకీయ విమర్శ చేస్తే సూరత్ కోర్టు రెం డేళ్ల శిక్ష విధించి హైకోర్టుకు వెళ్లడానికి నెలరోజుల వెసులుబాటు కల్పించినా లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేయడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నియం త పాలనకు నిదర్శనమన్నారు. సమావేశంలో నాయకులు చిందం రవి, వలీ హైదర్, రమేష్, రాజ్ కుమార్, వీరన్న, వెంకటరాజురెడ్డి, రాజు, రవిపాల్, శంకర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కుట్ర

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం కేంద్ర ప్రభుత్వం కుట్రలో భాగమని తెలంగాణ కమ్యూ నిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య ఒక ప్రకటనలో విమర్శించారు. పార్ల మెంటరీ వ్యవస్థను కక్ష సాధింపు చర్యగా మోడీ ప్రభుత్వం వినియోగించుకోవడం దారుణమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్య తాన్ని రద్దు చేయడం అనైతికమని మండిపడ్డారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, సుధారాణి

శాయంపేట : సమాజంలోని ప్రతిఒక్కరూ పర్యావ రణాన్ని పరిరక్షించాలని ఫీల్డ్ ఫెసిలిటేటర్ సుధా రాణి కోరారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో డబ్ల్యుడబ్ల్యు ఎఫ్ ఇండియా మారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వమించిన 'ఎర్త్ అవర్' కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచం లోని 100 దేశాల్లో ప్రపంచ పర్యావరణ నిధి ఆధ్వ ర్యంలో ఏటా మార్చి చివరి శనివారం నాడు కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం రాత్రి అందరూ విద్యుత్ సరఫరా నిలిపేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. అనంతరం విద్యార్థు లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



చేనును తాకుతూ వేలాడుతున్న విద్యుత్ తీగలు

ఐనవోలు : విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండలంలోని ఒంటిమామిడి పల్లి గ్రామానికి చెందిన రైతు, బీఆర్‌ఎస్ పార్టీకి చెం దిన ఎంపీటీసీ కడుదూరి రాజు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లా డారు. గ్రామంలోని పాతకుంట వద్ద ఉన్న తన మక్కజొన్న చేను ఎత్తు పెరగ్గా వ్యవసాయ బావు లకు వెళ్లే విద్యుత్ వైర్లు వేలాడుతూ తాకుతున్నా యని వాపోయారు. సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఎం పీటీసీ అయిన తన పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండగా సాధారణ ప్రజలను ఏం పట్టిం చుకుంటారని ఆందోళన వెలిబుచ్చారు. ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై గొర్రె పిల్ల మృతి చెందిన విష యాన్ని విద్యుత్ అధికారులకు తెలిపినా వారిలో చలనం లేదన్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన వారితో నమిండ్ల శ్రీనివాస్

ఐనవోలు : మండలంలోని పున్నేలు, వడ్డెరగూడెంకు చెందిన సుమారు 150 మంది మండల నాయకులు సమ్మెట మహేందర్, ఇల్లందుల సారయ్య ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ హాజరై వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అధికార పార్టీకి చెందిన బొంత రాజ్‌కుమార్, వార్డు సభ్యుడు మోర లింగమూర్తి, విద్యా కమిటీ చైర్మన్ గిసబోయిన రాజు, రైతుబంధు సమితి సభ్యుడు సుర రామస్వామి, అయిలయ్య, తదితరులు కాంగ్రె స్‌లో చేరారని నాయకుడు మహేందర్ తెలిపారు. కార్యక్రమంలో కూస చిరంజీవి, మేట చిరంజీవి, కొత్తూరు సునీల్, ఇల్లందుల ఎలిషా, రహీం పాషా, బొమ్మినేని రాకేష్‌రెడ్డి, బరిగల స్వామి, ఇల్లందుల సారయ్య, పైండ్ల సంపత్, అరూరి అశోక్, రాజు, మల్లేశం, వెంకన్న, ప్రతాప్, హరీష్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

చండీ హోమం



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామా నికి చెందిన దేవరాజు హరిప్రకాశ్ కుటుంబీకులు గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కాం క్షిస్తూ శనివారం రుద్ర స్వాహాకార పూర్వక చండీ హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. అలాగే 200 మందికి స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెంగుళూర్ ఎస్పీ దేవరాజు శివప్రకాశ్, లక్ష్మణరావు, రాంప్రసాద్, విష్ణువర్ధన్ రావు, రంజన్ రాహుల్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



ధర్నా చేస్తున్న హమాలీలు

హన్మకొండ: హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్య దర్శి రాగుల రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాగర్ డిమాండ్ చేశారు. హనుమకొండలోని ఏక శిల పార్కు వద్ద హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ వరం గల్, హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో హమాలీలు శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భం గా రాగుల రమేష్, ఎం.సాగర్, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి నపల్లి యాదగిరి మాట్లాడారు. 55 ఏళ్ల వయసు పైబడిన హమాలీలకు నెలకు రూ.6 వేల చొప్పున పెన్షన్ ఇవ్వాలని, హమాలీలందరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సూచించారు. కనీస వేతనం, గుర్తింపు కార్డులు, సంవత్సరానికి రెండు జతల యూనిఫాంలు ఇవ్వాలని కోరారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో సీఐటీయూ, హమాలీ యూనియన్ నాయకులు ఎ.యాదగిరి, నలిగంటి అనిల్, కంది రవి, జనగాం నాగరాజు, మహిపాల్ రెడ్డి, శంకర్, ఎస్‌కే.పాషా, బత్తుల అనిల్, ఓంకార్, గొల్లపల్లి సురేష్, భాగ్య, సరస్వతి, రమ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి



సైబర్ నేరాలపై వివరిస్తున్న పోలీసులు

ధర్మసాగర్ (వేలేరు) : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై భీంరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో హెచ్‌ఎం నాగకుమారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమం లో ఏఎస్సై మాట్లాడారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శాస్త్ర, సాంకే తిక నైపుణ్యాన్ని వినియోగించి మోసగించడాన్ని సైబర్ నేరాలంటారని చెప్పారు. మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే 24 గంటల్లోగా 1930కు డయల్ చేస్తే సాయం అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వన్నాల శ్రీనివాస్, సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది ఉప్పలయ్య, సునిల్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర హోం శాఖ మంత్రికి సన్మానం



మంత్రికి పూలమొక్క బహూకరిస్తున్న నాయకులు

పరకాల : రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీని పరకాలలోని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్ ప్రజాప్ర తినిధులు, అధికారులు శనివారం సన్మానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల పోలీస్‌స్టే షన్ ప్రారంభోత్సవానికి బయల్దేరిన మంత్రి మహ మూద్ అలీ మార్గమధ్యలో ఎమ్మెల్యే వెంకటరమ ణారెడ్డి నివాసంలో కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఈ సమయంలో మంత్రిని పరకాల మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, తదితరులు శాలువాలతో సన్మానించి పూలమొక్కలను బహూకరించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న అసోసియేషన్ నాయకులు

హన్మకొండ: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తూపురాణి సీతారాం డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కులో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ప్రతీనెల మొదటి తేదీన పెన్షన్ చెల్లించాలని, బకాయి ఉన్న 3 డీఆర్‌లను వెంటనే చెల్లించాలని, పరిమితి లేని వైద్య సౌకర్యం కల్పించాలని, రైలు చార్జీల్లో గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. ధర్నాలో అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తుమ్మ వీరయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, హనుమకొండ జిల్లా గౌరవాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల నష్టం నమోదు



పంట నష్టాన్ని నమోదు చేస్తున్న అధికారులు

దామెర : ఇటీవల కురిసిన వడగండ్ల వానకు మండలంలోని ఊరుగొండలో దెబ్బతిన్న పంటల వివరాలను ఏఓ డెంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన పంట నష్టాన్ని పరిశీలించి మాట్లాడారు. పంటలు నష్టపోయిన రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చి నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఏఈఓలు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట సర్పంచ్ గోగుల సత్య నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కునాటి సునీల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జన్ను సాంబయ్య, ఏఈఓ మణికంత, నాయకులు పొలె పాక లక్ష్మీనారాయణ, జన్ను విజయ్, వినయ్, రైతులు తదితరులున్నారు.

పర్యావరణ ప్రేమికుడి ఆందోళన

కాజీపేట : హరితహారం కార్యక్రమంలో భాగంగా ఐదేళ్ల క్రితం నాటిన మొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరిగి చెట్లుగా మారాయి. అయితే, అవి ఇంటికి అడ్డుగా ఉన్నాయనే సాకుతో వాటిని నరికేసిన యజమాని తీరును నిరసిస్తూ ఆయన ఇంటి ఎదుట పర్యావరణ ప్రేమికుడు మేధిని ప్రకాష్ శనివారం ఆందోళన చేశారు. 'సేవ్ నేచర్' పేరుతో ఫ్లెక్సీ పట్టు కుని నిరసన తెలిపారు. పచ్చని చెట్లను నరికిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న మధూకర్

ధర్మసాగర్ (వేలేరు) : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వవిద్యార్థి, రిటైర్డ్ అలహాబాద్ బ్యాంక్ మేనేజర్ కొల్లూరు మధూకర్ శనివారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను ఇదే పాఠశాలలో 1975లో పదో తరగతి చదువుకున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం నాగకు మారి మాట్లాడుతూ పూర్వవిద్యార్థి మధూకర్ స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, అయిత రాజశేఖర్, సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత పండితులదే



సమావేశంలో మాట్లాడుతున్న బన్న అయిలయ్య

విద్యారణ్యపురి: తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత భాషా పండితులపై ఉందని హనుమకొం డలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ ఫెసర్ బన్న అయిలయ్య అన్నారు. భాషోపాధ్యాయ సంస్థ (ఎస్ఎల్‌టీఏటీఎస్) ఆధ్వర్యంలో హనుమ కొండలోని సాయిబాబా మందిరంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలను శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా లోని భాషా పండితుల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై న వారిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త, ప్రొఫెసర్ రామచంద్రమౌళి, ఎస్ఎల్‌టీఏ హనుమకొండ అధ్యక్షుడు పోలోజు శ్రీహరి, ఏఎంఓ సారయ్య, ఎస్ఎల్‌టీఏ రాష్ట్ర అధ్య క్షుడు చక్రవర్తుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు పెం డ్యాల బ్రహ్మయ్య, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, చేపూరి శ్రీరామ్, ఎస్ఎల్‌టీఏ రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలి

వరంగల్: టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలని సామాజిక న్యాయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంగ వెంకటరాజం డిమాండ్ చేశారు. కాశిబుగ్గలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్ష పత్రాల లీకేజీలకు కారణమైన వారిని శిక్షించాలని సూచించారు. వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబయ్య యాదవ్, రాష్ట్ర సలహాదారు కె.భూపాల్‌రావు మాట్లా డుతూ వచ్చేనెల 5న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశం లో జిల్లా నాయకులు సుధాకర్, అచ్చ వినోద్, నజీర్ పాల్గొన్నారు.

పోలీసుల బందోబస్తు

కాజీపేట రూరల్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్ర ప్రభుత్వం అన ర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఇచ్చిన నిరసన, ధర్నా పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లోకి నిరసనకారులు రాకుండా రైల్వేస్టేషన్ వద్ద కాజీపేట సివిల్ పోలీసులు, జీఆర్పీ పోలీసులు, ఆర్పీఎఫ్ పోలీసులు కాపలా కాశారు.